



• కమ్మర్‌పల్లి రాళ్లవాగు

- పేరుకే ఎకో-టూరిజం
- ప్రతిపాదనలకే పరిమితం
- నిధుల మంజూరుపై ఊసేలేదు
- టూరిజం శాఖకు జిల్లా అధికారి కరువు
- అభివృద్ధికి నోచుకోని చారిత్రక చెరువులు, ప్రాజెక్టులు
- ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుపైనే జిల్లా వాసుల ఆశలు



• సిర్నాపల్లి చెరువు

పర్యాటకంపై పట్టింపేది?

నిజామాబాద్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై పట్టింపు కరువై అభివృద్ధికి నోచుకోవడం లేదు. జాతీయ రహదారికి దగ్గరగా ప్రాజెక్టులు, నిజాం కాలం నాడు నిర్మించిన చెరువులు ఉన్నా.. వాటి అభివృద్ధిపై పట్టింపే లేకుండా పోయింది. పర్యాటక ప్రాంతల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపించినా సర్కారు నుంచి స్పందన లేదు. జిల్లాలో భారీ ప్రాజెక్టు శ్రీరాంసాగర్ ఉన్నా పర్యాటక ప్రాంతంగా మలచడంలో విఫలమవుతున్నారు. అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి గతంలో ప్రభుత్వానికి పంపించినా నామమాత్రం చర్యలను తీసుకున్నారు. బ్యాక్ వాటర్‌లో ఎకో టూరిజం పేరిట అభివృద్ధి చేసేందుకు పలు దఫాలు సమీక్షించి ప్రతిపాదనలను పంపించినా.. ఇప్పటికీ వాటికి మోక్షం కలగలేదు. జిల్లాలోని త్రివేణి సంగమం అభివృద్ధిని పట్టించుకోవడం లేదు. ఏళ్లు గడుస్తున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు.

అభివృద్ధికి అవకాశం ఉన్నా.. పట్టింపు కరువు

జిల్లాలో అనేక చారిత్రక చెరువులు, ప్రాజెక్టులు ఉన్నాయి. కొన్ని నిజాం కాలంలో నిర్మించిన చెరువులు కాగా, మరికొన్ని ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ వాగులు, నదులున్నాయి. వీటి పరిధిలో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే అవకాశం ఉన్నా.. ప్రతిపాదనల వరకే పరిమితమవుతున్నాయి. ఏళ్లు గడిచినా ఫలితం ఉండటం లేదు. పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి జరగడం లేదు. జిల్లాలో గోదావరి నది ప్రవహిస్తోంది. ఈ నదిపైనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టును నిర్మించారు. నది జిల్లాలో ప్రవేశించే త్రివేణి సంగమం అయిన కందకుర్తిని ఇప్పటివరకు పట్టించుకోవడం లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద పర్యాటక ప్రాంతం ఏర్పాటుతోపాటు ప్రాజెక్టులో బోటింగ్‌కు అవకాశం ఉన్నా అనుమతులు ఇవ్వడం లేదు. ప్రాజెక్టు వెంట ఉద్యానవనం ఏర్పాటు, ప్రైవేట్ గెస్టు హౌజ్ ఏర్పాటుకు వందల ఎకరాల భూములున్నా పర్యాటక ప్రాంతంగా ఏర్పాటుకు మాత్రం అడుగులుపడటం లేదు.

నాలుగేళ్లుగా టూరిజం అభివృద్ధికి ప్రయత్నాలు

నాలుగేళ్లుగా ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ప్రాంతంలో ఎకో-టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. నందిపేట, డొంకేశ్వర మండలాల పరిధిలో రూ.15 కోట్లతో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అటవీ అభివృద్ధి సంస్థల ద్వారా నిధులు కేటాయించి చేపట్టేందుకు ప్రయత్నాలు చేశారు. పలు దఫాలు అధికారుల బృందం ఈ రెండు మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించడంతో పాటు సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఏర్పాటుచేస్తామని ప్రకటించినా ఇప్పటివరకు నోచుకోలేదు. బ్యాక్ వాటర్ ప్రాంతాల్లో ఆరు నెలల పాటు అరుదైన పక్షులతోపాటు వన్యప్రాణులు సంచరిస్తాయి. విదేశాల నుంచి వలసవచ్చే పెంగ్విన్‌తోపాటు ఇతర జాతుల పక్షులు సైతం వస్తున్నాయి. జింకలతోపాటు ఇతర వన్యప్రాణులు బ్యాక్ వాటర్‌కు వస్తున్నాయి. అలాగే అలీసాగర్‌తోపాటు ఇతర ప్రాంతాలు కూడా ఉన్నాయి. జిల్లా అధికారులు దృష్టిపెట్టి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తే జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాల వారికి కూడా ప్రకృతి అందాలు కనువిందు చేయనున్నాయి. జిల్లాలో టూరిజం శాఖ ఉన్నా కొన్నేళ్లుగా సంబంధిత అధికారిని నియమించలేదు. ఇతర శాఖల అధికారులకే ఈ శాఖను కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. పూర్తిస్థాయి అధికారి లేకపోవడం ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడం వల్ల ఒక ప్రాంతం కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి కాలేదు. జిల్లాలో ఈ శాఖకు పూర్తిస్థాయి అధికారిని నియమించి పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తే కొన్నిటికైనా మోక్షం దొరికే అవకాశం ఉంది. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకే పర్యాటక శాఖ కూడా ఉంది. ఆయన దృష్టికి తీసుకెళితే నిధులు తీసుకువస్తే ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

నిజాం కాలం నాటి సిర్నాపల్లి చెరువు

ఇందల్‌వాయి మండలం సిర్నాపల్లిలోని దట్టమైన అటవీ ప్రాంతంలో శీలంజానకీబాయి చెరువు ఉంది. అటవీ ప్రాంతంలో నిజాం కాలంలో నిర్మించిన ఇప్పటికీ రైతులకు ఉపయోగపడుతోంది. అటవీ ప్రాంతం నుంచి వచ్చే వరద వల్ల మత్తడిదుంకే సమయంలో ఎక్కువ మంది చూసేందుకు జనం ఎగబడుతున్నారు. ఈ ప్రాంతానికి వెళ్లేందుకు తప్పనిసరిగా 3 కిలోమీటర్ల వరకు నడిచి వేళ్లే పరిస్థితి ఉంది. అటవీప్రాంతం ఉండటం, సిర్నాపల్లి నుంచి సరియైన రోడ్డు మార్గం లేకపోవడం వల్ల పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జాతీయ రహదారికి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు అధికారులు దృష్టి పెడితే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందనుంది.

ఆకట్టుకుంటున్న కోనాపూర్ రాళ్లవాగు

కమ్మర్‌పల్లి మండలంలో కోనాపూర్ రాళ్లవాగు ఉంది. సంవత్సరంలో సుమారు ఆరు నెలల పాటు ఈ వాగు ప్రవహిస్తుంది. సహజ సిద్ధమైన అడవుల మధ్యనున్న ఈ వాగును చూసేందుకు అధిక సంఖ్యలో జనం వస్తారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉన్నా.. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటివరకు పట్టించుకోలేదు.



ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ప్రాంతంలో పక్షుల సందడి (ఫైల్)

కందకుర్తి

కందకుర్తిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందలేదు. గోదావరి, మంజీరా, హరిదా నదులు కందకుర్తి వద్ద త్రివేణి సంగమంగా మారుతాయి. అక్కడి నుంచే వరద శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వస్తుంది. ఈ నది వెంట ప్రాజెక్టు వరకు పలు దేవాలయాలు ఉన్నాయి. శ్రీరాంసాగర్ దిగువ భాగంలో సావెల్, తడపాకల్, ధోంచంద్ ప్రాంతాలున్నాయి. తడ్‌పాకలో ప్రముఖ దేవాలయం సీతారామాలయం, హనుమాన్ ఆలయం ఉన్నాయి. ఈ నదిలో నిరంతరం నీటిప్రవాహం ఉండటం వల్ల తడపాకకు నిత్యం భక్తుల తాకిడి ఉంటుంది. ఈ చోటనే చాలా మంది పిల్లలకు కేశఖండనం (పుట్టు వెంట్రుకలు) చేయడానికి పెద్ద సంఖ్యలో వస్తారు.

బ్యాంకర్ల నిర్లక్ష్యంతో వర్తించని రుణమాఫీ

• రెంజల్ కెనరా బ్యాంకు ఎదుట రైతుల ఆందోళన • రైతులతో మాట్లాడి సముదాయించిన తహసీల్దార్



రెంజల్‌లోని కెనరా బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న రైతులు

రెంజల్, ఆగస్టు 2: రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతలుగా మంజూరు చేసిన రుణమాఫీ అధికారుల నిర్లక్ష్యంతో అర్హులైన కొందరు రైతులకు అందకుండా పోయింది. దీంతో ఆగ్రహించిన రైతులు శుక్రవారం మండలంలోని కెనరా బ్యాంక్ ఎదుట ఆందోళన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా సుమారు 500మంది రైతులకు రుణమాఫీ బకాయిలు అందలేదు. పలుమార్లు రైతులు బ్యాంకు చుట్టూ తిరిగినా బ్యాంక్ అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆగ్రహించిన రైతులు బ్యాంకు ముందు ధర్నా నిర్వహించి బ్యాంక్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని బ్యాంకుల్లో రుణమాఫీ వర్తిస్తే కేవలం కెనరా బ్యాంక్‌లోనే రైతులకు ఎందుకు రుణమాఫీ వర్తించదు అని ప్రశ్నించారు. సమాచారం అందుకున్న రెంజల్ తహసీల్దార్ శ్రావణ్ కుమార్‌కు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. ఉన్నతాధికారుల దృష్టికి నివేదించి రుణాలు అందేవిధంగా కృషి చేస్తానని చెప్పడంతో రైతులు శాంతించారు.

మాఫీ వర్తించలేదు..

: సాయవ్వ, బాగేపల్లి



బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలు మాఫీ అయితాయనుకున్నా. ప్రభుత్వం రుణమాఫీ చేస్తే కెనరా బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం మా రైతులకు శాపంగా మారింది. పదేళ్లుగా రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన కేసీఆర్ ప్రభుత్వం చేయలేదు. ఈ ప్రభుత్వం చేసింది కానీ బ్యాంకర్ల నిర్లక్ష్యంతో రుణమాఫీ వర్తించలేదు.

సమస్య పరిష్కరిస్తాం..

: నాగనాథ్, కెనరా బ్యాంక్ మేనేజర్



అర్హులైన రైతులకు మొదటి, రెండో దశ మాఫీ జరగలేదని తమ దృష్టికి వచ్చింది. రైతులు అనేక సార్లు తమ బ్యాంకుకు వచ్చారు. బ్యాంకులో సాంకేతిక లోపం వల్ల ఇబ్బందులు తలెత్తాయి. ఈ సమస్య పరిష్కరించేందుకు ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం.

సర్కారు బడిలో పలు శాఖల కార్యాలయాలు



• డైనింగ్ హాల్‌లో తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

- ఎనిమిది గదులను వివిధ శాఖల కార్యాలయాలకు కేటాయించిన అధికారులు
- తరగతి గదులు లేక విద్యార్థులకు తప్పని ఇక్కట్లు
- పాఠశాలలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 2: నగరంలోని శివాజీనగర్‌లోగల శంకర్‌భవన్ ప్రభుత్వ పాఠశాల అనేక కార్యాలయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. శంకర్‌భవన్ పాఠశాలలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల తరగతులు ఉండగా సుమారుగా 18 తరగతి గదులు ఉండగా వాటిలో 8 గదులు వివిధ కార్యాలయాలకు కేటాయించడంతో విద్యార్థులకు తరగతి గదులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల నిర్మించిన డైనింగ్ హాల్‌ను సైతం ప్రస్తుతం తరగతి గదులు లేక తరగతి గదిగా వాడుకుంటున్నారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు ఆ పాఠశాలలో చదువుతుండగా సరిపడా తరగతి గదులు లేక విద్యార్థులు చెట్ల కింద, వరండాలలో, శిథిలావస్థలో ఉన్న భవనాలలో చదువుకునే పరిస్థితి నెలకొంది. ఇదివరకు శంకర్‌భవన్ పాఠశాలలో కేవలం డీసీఈబీ కార్యాలయం మాత్రమే ఉండేది. కానీ పాత కలెక్టరేట్ వద్ద ఉన్న ఎంఈవో కార్యాలయాన్ని కూల్చివేయడంతో ఎంఈవో కార్యాలయాన్ని సైతం శంకర్‌భవన్ పాఠశాలకు తరలించారు. అదేవిధంగా శంకర్‌భవన్ పాఠశాలలో భవిత పాఠశాల కూడా ఉంది. ఇటీవల ప్రైవేటు భవనంలో నిర్వహిస్తున్న అగస్త్య ఫౌండేషన్‌కు సంబంధించిన సైన్స్ ల్యాబ్‌ను సైతం శంకర్‌భవన్ పాఠశాలకు తరలించారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ విద్యాశాఖ అధికారులు శంకర్‌భవన్ పాఠశాలలో ఉన్న తరగతి గదులను ఇతర కార్యాలయాలకు కేటాయించడంతో విద్యార్థులకు తరగతి గదులు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ఒకే ప్రాంగణం అనేక కార్యాలయాలు..

నగరంలోని శంకర్‌భవన్ పాఠశాల భవనం అతి పురాతనమైనది. ఈ భవనంలో గతంలో ఉన్న తరగతి గదులను అప్పటి కలెక్టర్ నారాయణరెడ్డి మరమ్మతులు చేయించి పైకప్పును వేయించారు. ఆ గదులలో తరగతి గదులు నిర్వహించాల్సి ఉండగా ఆ గదులను ఎంఈవో కార్యాలయానికి కేటాయించారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన మరో భవనంలో పై అంతస్తులో ఇటీవల అగస్త్య ఫౌండేషన్‌కు కేటాయించారు. విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించేలా ఫౌండేషన్ పనిచేస్తుంది. గతంలో ఈ ఫౌండేషన్ ప్రైవేటు భవనంలో ఉండగా దానిని పాఠశాలకు కేటాయించడంపై అనేక విమర్శలు వస్తున్నాయి. అద్దె భవనానికి 20వేలకు పైగా అద్దె చెల్లించిన ప్రైవేటు ఫౌండేషన్‌కు ప్రభుత్వ పాఠశాలను కేటాయించడం ఏమిటని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అదేవిధంగా డీసీఈబీ కార్యాలయాన్ని శంకర్‌భవన్ పాఠశాలలోనే కేటాయించారు. దీంతో డీసీఈబీ మీటింగ్‌లతో పాటు కాంప్లెక్స్ హెచ్ఎంల సమావేశాలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ల సమావేశాలు, వివిధ శిక్షణా తరగతులను శంకర్‌భవన్ పాఠశాలలోనే నిర్వహిస్తున్నారు. దీంతో పాఠశాల ప్రాంగణం మొత్తం గందరగోళంగా మారి విద్యార్థులు చదువుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న భవనాలలో తరగతి గదులను నిర్వహిస్తున్నారు. దీంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పాఠశాలలో ఉన్న వివిధ కార్యాలయాలను వేరేచోటికి తరలించాలని పాఠశాలలో విద్యార్థులు అధికంగా ఉన్నందున వారికే తరగతి గదులను కేటాయించాలని విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. ఈ మేరకు ఏఐఎస్ఏ విద్యార్థి సంఘం నాయకులు గురువారం ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు.



ఘనంగా బోనాలు

• కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంత్, పోలీసు కమిషనర్ కల్మేశ్వర్ సింగనేవార్ పూజలు

సుభాష్‌నగర్, ఆగస్టు 2: టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా బోనాలను ఊరేగించారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆవరణలోని దుర్గాదేవి మందిరం వద్ద బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గాదేవి వద్ద ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పాతకలెక్టరేట్ ఆవరణలో సందడి నెలకొంది. పోతరాజుల విన్యాసాలు, అమ్మవారి వేషధారణలు, డప్పుచప్పుల్లతో ప్రాంగణం మొత్తం పండుగ వాతవరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంత్, సీపీ కల్మేశ్వర్‌సింగనేవార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేలా ఉంటాయన్నారు. ప్రతిఏటా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో బోనాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ మాట్లాడుతూ.. తొమ్మిది ఏళ్లుగా ఉద్యోగ జేఏసీల ఆధ్వర్యంలో బోనాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ప్రజలు సుఖసంతోషాలుగా ఉండేలా అమ్మవారిని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్షుడు అమృత్‌కుమార్, టీఎన్జీవోస్ సెక్రటరీ శేఖర్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, ఆకుల ప్రసాద్, శ్రీను, ఉమాకిరణ్, జగదీశ్వర్, శైలేశ్వర్‌రెడ్డి, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



బోనాల ఉత్సవంలో పూజలు చేస్తున్న కలెక్టర్, సీపీ




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్‌రెడ్డి


మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి పెరిగిన ఆదాయం

● నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్‌రెడ్డి

సుభాష్‌నగర్, ఆగస్టు 2: మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీకి ఆదాయం పెరిగిందని, జూలై చివరి నాటికి ఆర్టీసీ బస్సుల్లో సుమారు 3కోట్ల 82లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారని నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్ఎం కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకం డిసెంబరు 9 నుంచి అమలు చేశామని, ఇప్పటి వరకు రీజియన్ వ్యాప్తంగా 143.కోట్ల56లక్షల ఆదాయం వచ్చిందన్నారు. ప్రతి రోజూ సగటున 1.66లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని ఉపయోగించుకున్నారన్నారు. ఉచిత ప్రయాణం పథకం అమలు కాక ముందు బస్సుల్లో కేవలం 68 శాతం మాత్రమే ఉన్నా ఆక్యుపెన్సీ ప్రస్తుతం 92శాతానికి దాటిందన్నారు. పథకం ప్రారంభంలో బస్సుల కొరత జాతరల సమయం కావడంతో మహిళా ప్రయాణికులతో బస్సులు కిక్కిరిపోయేవన్నారు. ప్రస్తుతం కొత్త బస్సుల సంఖ్య పెరగడంతో గతంలో కంటే రద్దీ తగ్గిందన్నారు. మహిళలతో పాటు బాలికలు, విద్యార్థులు, ట్రాన్స్‌జెండర్లు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. అంతేకాకుండా అరుణచలంకు ప్రత్యేక బస్సును కల్పించామన్నారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రత్యేక దర్శన టికెట్‌లను టీఎస్ ఆర్టీసీతో పాటు 300 రూపాయలకే బుక్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో డిజిటల్ చెల్లింపులతో ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్ నుంచి తిరుపతి గరుడప్లస్, బోధన్ నుంచి నెల్లూర్ బస్సులతో పాటు అన్ని అంతర్రాష్ట్ర ఏసీ బస్సులను డిజిటల్ చెల్లింపులు ప్రారంభించామన్నారు. డీలక్స్ సర్వీస్‌ల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికుల కోసం గిఫ్ట్ స్కీమ్ ఏర్పాటు చేశామని, 15 రోజులకోసారి మహిళలకు లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసుకుని బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ అప్‌అండ్ డౌన్ టికెట్ తీసుకున్న వారికి 10శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. దూర ప్రాంతాలకు సైతం ప్రత్యేక బస్సులను నుడుపుతున్నామన్నారు. శుభకార్యాలయ కోసం అద్దెకు ఆర్టీసీ బస్సులను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్ఎంలు శంకర్, సరస్వతి, డీఎం.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.





















అవయవదానంలో భాగస్వాములు కావాలి

● బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి

బోధన్‌రూరల్, ఆగస్టు2: అవయవదానంలో ప్రజలు అవగాహన పెంచుకుని ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని బోధన్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్‌లో తెలంగాణ శారీక అవయవ దాతల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి విద్యావికాస్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ మరణించిన-జీవించండి అనే నినాదంతో అవయవ దాతల సంఘం ముందుకు రావడం అభినందనీయమన్నారు. అవయవదాన ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఆకస్మాత్తుగా మరణించిన్లయితే వారి అవయవాలను దానం చేస్తే మరొకరికి అవయవాలు ఉపయోగపడతాయన్నారు. గత 10సంవత్సరాలుగా కాట్రగడ్డ భారతి ఆధ్వర్యంలో అవయవదానంపైన సంఘం చేస్తున్న కృషిని కొనియాడారు.కార్యక్రమంలో విద్యావికాస్ కళాశాల ప్రిన్సిపాల్ వై.శ్రీనివాస్, ఐఆర్ చక్రవర్తి, 9 రీజినల్ ఛైర్మన్ పల్లెంపాటి శ్రీధర్, శ్యామ్‌సుందర్ పహాడే, మంజుల, వాణి, శ్రీలక్ష్మి, వాణి, వివిధ లయన్స్‌క్లబ్‌ల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

రాజధానికి తరలిన బోధన్ ఉపాధ్యాయులు

బోధన్‌రూరల్,ఆగస్టు2: సీఎంతో సమావేశానికి శుక్రవారం బోధన్ నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. 250మందికి పైగా ఉపాధ్యాయులు ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు తరలివెళ్లినట్లు పీఆర్‌టీయూ డివిజన్ అధ్యక్షులు ఎంబెల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ నుండి సుమారు 250మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పదోన్నతులు పొందారని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశానికి అధిక సంఖ్యలో తరలివెళ్లామన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగనాథ్, పీఆర్‌టీయూ నాయకులు ఉన్నారు.

బిడ్డకు తల్లిపాలే అమృతం

● తల్లిపాల వారోత్సవాల్లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీలత



చిక్కడ్‌పల్లిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం



సుద్దులంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

రుద్రూరు, ఆగస్టు 2: నవజాత శిశువుకు తల్లిపాలే అమృతమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీలత అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా రుద్రూరు మండల కేంద్రంతోపాటు చిక్కడ్‌పల్లి, రాయకూర్ లతోపాటు పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో రెండోరోజు తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు అన్నప్రాసన, శ్రీమంతలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాట్లాడుతూ తల్లిపాలలో వివిధ రకాల పోషకాలు ఉంటాయని, అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయని, అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటుందన్నారు. ప్రతీ తల్లి తమ శిశువులకు తల్లిపాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమాలలో పలు గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు. బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలం సుద్దులం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాలతో కలిగే లాభాలను వివరించారు. పుట్టినబిడ్డ నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పకుండా ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు, ఆశవర్కర్‌లు, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏసీడీపీవో జ్యోతి మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పిల్లలకు తల్లిపాలు వారి ఎదుగుదల గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నళిని, అంగన్‌వాడి టీచర్‌లు రాజ్యలక్ష్మి, నాగరాజేశ్వరి, సరిత, రజిని, ఆయాలు పాల్గొన్నారు.

బోధన్‌రూరల్: పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కారమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగావేణి అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో కాన్పులు అయిన మహిళలకు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు ఆసియా, గోపిలక్ష్మి, గంగావేణి, సౌజన్య, టీచర్లు పాల్గొన్నారు.

కోటగిరి: తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేయస్కారమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమలత పేర్కొన్నారు. పొతంగల్ మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అన్నిరంగాల్లో సమాన వాటా కోసం బీసీలు ఉద్యమించాలి'

పెద్దబజార్, ఆగస్టు 2: మాదిగ దండోర ఉద్యమ అనుభవాల స్ఫూర్తితో బీసీ కులాల ప్రజలు అన్నిరంగాల్లో సమాన వాటా కోసం ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని సుభాష్‌నగర్‌లో గల బీఎల్‌ఎఫ్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ సోదరులు, మందకృష్ణమాదిగ చేసిన పోరాటాలకు సుప్రీంకోర్టుతో ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగ ఉపకులాలకు భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగంలో సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్టీ తెగలైన ఆదివాసి న్యాకపోడ్, ఎరుకల, లంబాడ తెగలకు రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం కలుగుతుందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్యఆర్థిక విధానాలతో ప్రభుత్వరంగంలో ఉద్యోగఉపాధి రంగాల్లో అవకాశాలు తగ్గిపోతున్నాయన్నారు. కార్యక్రమంలో బిఎల్‌ఎఫ్ జిల్లాఅధ్యక్షురాలు సబ్బనిలత, మధు, సాయి, ఉన్నారు.

పొతంగల్‌లో ఇసుక వేలం

కోటగిరి,ఆగస్టు2: పొతంగల్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఇటీవల సీజ్‌చేసిన ఇసుక డంప్‌కు వేలం నిర్వహించారు. ఆర్‌ఐ సాయిలు ఆధ్వర్యంలో వేలంపాట కొనసాగింది. వేలంపాటలో ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా రూ.6500లకు యాదులు అనే వ్యక్తి ఇసుకను దక్కించుకున్నట్లు ఆర్‌ఐ సాయిలు తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

కోటగిరి, ఆగస్టు2: పొతంగల్ మండలంలోని దోమలెడ్గి గ్రామానికి చెందిన సుదర్శన్(31) చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుదర్శన్‌కు రెండేళ్ల క్రితం వివాహం కాగా, కుటుంబ కలహాలతో భార్యభర్తలు విడిగా ఉంటున్నారు. సుదర్శన్ గురువారం ఉదయం పొలానికి వెళ్లి తిరిగిరాలేదు. శుక్రవారం ఉదయం చెరువులో మృతదేహం ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

మహిళల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి

● ఎంపీడీవో రాజా శ్రీనివాస్



మహాసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో

కమ్మర్‌పల్లి, ఆగస్టు 2: మహిళల భాగస్వామ్యం ఉన్నప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని ఎంపీడీవో రాజా శ్రీనివాస్ అన్నారు. కమ్మర్‌పల్లి మండల మహిళా సమాఖ్య వార్షికమహాసభ శుక్రవారం రైతు వేదికలో నిర్వహించగా ముఖ్యఅతిథులుగా ఎంపీడీవో రాజాశ్రీనివాస్, తహసీల్దార్ అంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళ సాధికారత నిమిత్తం అందజేస్తున్న పథకాలు రుణాలు సక్రమంగా అర్హులైన మహిళా సంఘాల సభ్యులకు చేరాలన్న ప్రభుత్వ పథకాలు అందలన్నా మహిళా సమాఖ్య సంఘాల భాగస్వామ్య ఉన్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. ప్రతీఒక్కరు బాధ్యయుతంగా తమవంతు కర్తవ్యాలను నిర్వర్తించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్య కల్పిస్తోందని అన్నారు. మహిళశక్తి ద్వార నూ తన వ్యాపారాలు చేసుకునే నిమిత్తం రుణాలనుఅందించడం, ఉన్నవ్యాపారాల అభివృద్ధికి, అన్ని రకాల ఆదాయ వృద్ధి కార్యక్రమాల కు ప్రభుత్వం తగువిదమూన చేయుతనందిస్తున్నదన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రోజరాణి, సీసీలు రవి కుమార్, నవీన్, భాగ్యలక్ష్మీ, పీర్య, అలేఖ్య, అనసూయ, ధన లక్ష్మీ, మండలంలోని 14 గ్రామాల గ్రామ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న కలెక్టర్

స్వచ్ఛదనం, పచ్చదనం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు

● కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు2: ఆగస్టు 5నుంచి9 వరకు కొనసాగనున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠన చర్యలు తప్పవని కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు హెచ్చరించారు. అయాశాఖల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాకేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి శుక్రవారం వీడియోకన్ఫరెన్సు నుంచి కలెక్టర్ అన్ని మండలాల స్పెషల్‌అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛదనం, పచ్చదనం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. 5రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి తెలిపారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శి, ఆశకార్యకర్త, వీవోలతో కమిటీ ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అవసరమైతే తప్ప ఎవరూ సెలవులు పెట్టొద్దని ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమీషనర్ మందమకరంద్, జడ్పీసీఈవో ఉషా, డీఆర్‌డివో సాయగౌడ్, డీపీవో చక్రవర్తుల తరుణ్‌కుమార్, డీఐఈవో రవికుమార్, ఎస్సీ కార్పోరేషన్ పీడీ రమేష్, బీసీ సంక్షేమ అధికారి స్రవంతి పాల్గొన్నారు.

● మత్తుపదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాలి

మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలు నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంత్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన నషాముక్త్‌భారత్ అభియాన్ జిల్లాస్థాయి సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. పోలీసుకమిషనర్ కల్మేశ్వర్‌సింగనేవార్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మవతి జిల్లాస్థాయి అధికారులు, కమిటీ ప్రతినిధులు పాల్గొని జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణ వినియోగం పెను సవాల్‌గా మారిందన్నారు. మాదకద్రవ్యాల రవాణా, వినియోగంతో ముడిపడిన కార్యకలాపాలు గమనిస్తే టోల్‌ఫ్రీనంబరు 14446కు కాల్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా కేంద్రంతోపాటు ఆర్మూర్, బోధన్ పట్టణాల్లో క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. సీపీ కల్మేశ్వర్‌సింగనేవార్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి వినియోగం రవాణాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తూ కఠిన చర్యలు తీసుకోవడం వల్ల కొంత వరకు వినియోగం తగ్గిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు రసూల్‌బీ, రవికుమార్, తుకారాంరాథోడ్, విజయ్‌భాస్కర్, ప్రతిమరాజ్‌శైలిబెల్లాల్, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశాల్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలను అందరూ ఉపయోగించుకోవాలి

వేల్పూర్, ఆగస్టు2: తపాలాశాఖ ఆధ్వర్యంలో పోస్టల్ పథకాలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆర్మూర్ డివిజన్ ఏఎస్పీ శ్రావణ్ అన్నారు. వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామంలో తపాలాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పోస్టల్‌స్కీంలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అంతకు ముందు పోస్టల్‌స్కీంలపై కరపత్రాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా తపాలాశాఖ ఏఎస్పీ శ్రావణ్ మాట్లాడుతూ గ్రామాల్లోని బ్రాంచ్ పోస్టాఫీస్‌లో తమ కుటుంబంలో ప్రతీఒక్కరికి ఉపయోగపడే తపాలాశాఖ స్కీంలు ఉంటాయని, వాటిని కుటుంబసభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాన్ సురక్ష యోజనలో ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, సురక్షిత బీమా యోజన, అటల్ పెన్షన్‌యోజన, స్పీడ్ పోస్ట్ సర్వీస్, ఆధార్ సర్వీసెస్, జీవన్ ప్రమాణపత్రం, ఆధార్ మనీ ఏటీఎం, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఒకరి పేరు మీద రూ.500లతో ఎస్‌బీ అకౌంట్ ఓపెన్ చేయవచ్చని, ఇలాంటి అవకాశాలు ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ప్రమాద బీమాపాలసీలు, అతితక్కువ ధరలకే యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీలకు ఖాతాలు ఓపెన్ చేసుకోవచ్చని వవరించారు. అనంతరం తపాలా శాఖ ఏఎస్పీ శ్రావణ్‌ను బీపీఎంలు ఘనంగా సనామనించారు.ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవారిస్ చంద్రశేఖర్, కేజీబీఈ ప్రిన్సిపాల్ వినోద, గ్రా మకార్యదర్శి మౌనిక, బీపీఎంలు మానస, వేణుగోపాల్, ముత్తెన్న, సుదర్శన్‌గౌడ్, భరత్, కృష్ణమూర్తి, గంగాధర్, భూపతిరావు, దేవిసింగ్, అభిమాన్యు, సాయన్న, సంగీత, రాజేష్, గ్రామాభివృద్ధి. కమిటీ సభ్యులు, మహిళా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

సీబీఐ అధికారినంటూ బెదిరింపులు

బీర్కూర్, ఆగస్టు 2 : తాను ఢిల్లీ నుంచి సీబీఐ అధికారిని మాట్లాడుతున్నానని మీ కూతురు మా అదుపులో ఉంది అంటూ ఒక సైబర్ నేరగాడు అమ్మాయి తండ్రికి ఫోన్‌చేసి డబ్బులు దండుకునేందుకు ప్రయత్నించాడు. వెంటనే తండ్రి తన కూతురికి ఫోన్ చేసి మాట్లాడారు. తాను ఎవరి అదుపులో లేనని, హైదరాబాద్‌లో రూమ్‌లోనే ఉన్నానని చెప్పడంతో తండ్రి ఊపిరి పీల్చుకున్నాడు. ఈ ఘటన బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామానికి చెందిన కరంజి మారుతికి ఎదురైంది. వివరాలు ఇలా ఉన్నాయి. బరంగేడ్గి గ్రామానికి చెందిన కరంజి మారుతి కుమార్తె మౌనిక హైదరాబాద్‌లో ఒక కళాశాలలో ఎంబీఏ చదువుతుంది. అయితే జూలై 31న ఒక సైబర్ నేరగా డు మారుతికి ఫోన్ చేశాడు. నేను సీబీఐ అధికారికి ఢిల్లీ నుంచి మాట్లా డుతున్నాను. మీ కుమార్తె మా అదుపులో ఉందని. వెంటనే డబ్బులు పంపాలని, అప్పుడే వదిలేస్తామని బెదిరించాడు. దీంతో షాక్‌కు గురైన మారుతి ఫోన్‌కట్ చేసి మౌనికకు ఫోన్ చేశాడు. తాను రూమ్‌లో ఉన్నానని చెప్పడంతో ఊపిరి పీల్చుకున్నాడు. తనకు ఫోన్ వచ్చిన విషయం కుమార్తెకు చెప్పాడు. సైబర్ నేరగాళ్ల పనిగా గ్రహించాడు. ఆగస్టు 1న సైబర్ నేరగాడు మళ్ళీ తనకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడని మారుతి చెప్పాడు. పోలీసులకు జరిగింది వివరించానన్నాడు.

ముస్తాబైన మైలారం రాజరాజేశ్వర దేవాలయం

నసురుల్లాబాద్, ఆగస్టు 2 : నసురుల్లాబాద్ మండలంలోని మైలారం గుట్ట మీద విరాజిల్లుతున్న రాజరాజేశ్వర స్వామి, వెంకటేశ్వర స్వామి శ్రావణ పూజలకు ముస్తాబు అవుతున్నారని దేవస్థాన కమిటీ గ్రామ ప్రజలు ఒక ప్రకటనలో తెలిపారు. సంతత ధారాభిషేకానికి లక్ష బిల్వపత్రి పూజకు సహకరించే భక్తులు దీక్షిత్ వెంకట్రావ్ పంతులు దుర్గి 9440928379 కు సంప్రదించి కార్యక్రమాలు చేసుకోవాలని గ్రామస్తులు తెలియజేశారు. మన శాంతి జరిపేవారు ఈ శ్రావణంలో జరుపుకోవాలని తెలిపారు.

శాకాంబారి అవతారంలో పెద్దమ్మ తల్లి

నవీపేట, ఆగస్టు 2: మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారు శాకాంబరి అవతారంలో దర్శనమిచ్చారు. ఆషాడ మాసం చివరి శుక్రవారం కావడంతో అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేశారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డును బాగు చేయించిన వీడీసీ

సిరికొండ ఆగస్టు 2 : ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదిరి చేసే కంటే తమకు తాముగా బాగుచేసుకుందామని ముందుకు వచ్చి వీడీసీ సభ్యులు బురదమయంగా మారిన రోడ్డుపై మొరం పోయించి వరద నీళ్ల నిలువకుండా బాగు చేయించారు. సిరికొండ మండలం రామడుగు గ్రామంలో గ్రామ పంచాయతీ చేయించాల్సిన రోడ్డును గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు ముందుకు వచ్చి రోడ్డు బాగు చేయించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు వెళ్లె మార్గం వద్ద సుమారు వాయాబై మీటర్ల వానిడివి గల రోడ్డు వరుసగా కురుస్తున్న దర్శాలకు రోడ్డుపై వానీళ్ల నిలిచి బురద గుంటగా మారింది. బురదలో ఇద్దరు పిల్లలు జారీ పడ్డారు. అధికారులు దృష్టికి తీసికెళ్లిన ఎవరు స్పందించక పోవడంతో శుక్రవారం వీడీసీ సభ్యులు ముందుకు వచ్చి మొరం పోయించి బాగు చేయించారు.

సీఎం అభినందన సభకు తరలిన ఉపాధ్యాయులు

పెద్దకొడప్‌గల్, ఆగష్టు 02 : హైదరాబాద్‌లో ఉపాధ్యాయ సంఘాలు ఏర్పాటు చేసిన సీఎం అభినందన సభకు శుక్రవారం పెద్ద కొడప్‌గల్, జుక్కల్ మండలాల నుంచి ఉపాధ్యాయులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా పెద్దకొడప్‌గల్ పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు లేక న్యాయపరమైన చిక్కులతో ఆగిపోయాయని, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొలువు దీరాక తమ సమస్యలకు పరిష్కారం లభించిందని తెలిపారు. దీంతో ఎన్నో ఏండ్లుగా ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతులు చేపట్టి రేవంత్ ప్రభుత్వం ఉపాధ్యాయుల కోరిక నెరవేర్చిందని తెలిపారు.

బిచ్కుంద : ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పదోన్నతుల ప్రకియలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో విద్యాభివృద్ధిపై ప్రత్యేకదృష్టి సారిస్తున్నట్లు పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు.

సుప్రీం తీర్పు పట్ల సంబరాలు

లింగంపేట, అగస్ట్ 2 : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరాస్తాలో శుక్రవారం ఎంఆర్‌పీఎస్ నాయకులు టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎం ఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు సాయిలు, లెగ్గల రాజు, అల్లూరి, రాజు, అశోక్, అల్లూరి, ఊషయ్య, దుర్గయ్యలతో పాటు ఎంఆర్‌పీఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

మద్నూర్ : ఎస్సీ వర్గీకరణ అంశంలో రాష్ట్రాలకు అధికారం ఇస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఉమ్మడి మద్నూర్ మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలాజీ, తుకారం, కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ తీర్పు ఇవ్వడంతో బీజేపీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, బాబు జగ్జీవన్‌రావు సంఘం నాయకులు నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలరాజు, బీజేపీ మండల అధ్యక్షులు సున్నం సాయిలు, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: 30 ఏండ్లుగా జరుగుతున్న ఎమ్మార్పీఎస్ పోరా టంలో అసువులు బాసిన అమరులకు ఎస్సీ వర్గీకరణ అమలు విజయం అంకితం ఇస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రూసేగాం భూమయ్య తెలిపారు. సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో శుక్రవారం పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూమయ్య మాట్లాడుతు 30 ఏండ్ల పాటు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యలో ఎన్నో కుటుంబాలకు చెందిన వారు పోరాటం చేశారని, వారందరి కృషి ఫలితమే ఎస్సి రిజర్వేషన్ అమలు అయిందని తెలిపారు. ఎస్సి వర్గీకరణకు మద్దతుగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో జుక్కల్ మండల కేంద్రంలోను ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అయిల్‌వార్ మారుతి, నాయకులు గడ్డపువార్ సురేష్, జాదవ్ మారుతి, గంగారాం, సాయికిరణ్, తుకరాం, నాగనాథ్, రాము తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం - పచ్చదనం విజయవంతం చేయాలి

● కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డిటౌన్, ఆగస్టు 2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నా రు. శుక్రవారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలు, పట్టణాల్లో ఈనెల 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం పేరిట పారిశుద్ధ్యం, వైద్యసే వలు, మంచి నీటి ట్యాంకుల క్లీనింగ్, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్య కార్యక్ర మాల నిర్వహణ, పచ్చదనం పెంపుకు మొక్క లు నాటడం, జ్వర నియంత్రణ చర్యలు తదితర కార్యక్రమాలు నిర్వహించ నున్న ట్లు తెలిపారు. సమావేశంలో డీపీఓ శ్రీనివా స్‌రావు, డీఆర్‌డీవో మన్నె ప్రభాకర్, రంగనాథ్, డీఆర్‌డీఓ చందర్,సీపీఓ రాజారాం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

మోస్రా, ఆగస్టు2 : మోస్రా మండలంలోని అంగన్‌వాడీ కేంద్రా ల్లో తల్లిపాల వారోత్సవాలు వారం రోజుల పాటు ఒకటో తేదీ నుంచి ఏడోతేదీ వరకు కొనసాగుతుందని తల్లిపాలల్లో పిల్లల ఎదుగుదలకు, రోగనిరోధక శక్తి ఉంటుందని, ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలని తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సీపీడీవో జానకి ఆదేశాలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయమ్మలు, బాలింత మహిళలు, పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న నాయకులు

'రైల్వేబ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి'

మాక్లూర్, ఆగస్టు 2: మండలంలోని మామిడిపల్లిలోని రైల్వేబ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని, పనులను వెంటనే పూర్తి చేయాలని టీడీపీ జిల్లా పార్లమెంట్ సభ్యుడు దేగాం యాదాగౌడ్ అన్నారు. శుక్రవారం టీడీపీ నాయకులు రైల్వేబ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేబ్రిడ్జి పనులు గత ఏడేళ్లుగా సాగుతున్నాయని, ఈ మార్గం గుండా వెళ్లే వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి పనులను సకాలంలో పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ ఇన్‌చార్జి గోపాల్‌రెడ్డి, పార్లమెంటకమిటీ సభ్యుడు హన్మంత్‌రావు, బాస్కర్, నర్సింహరావు, శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

'మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు తగవు'

ధర్పల్లి, ఆగస్టు2: మహిళలపై అనుచిత వ్యాఖ్యలు తగవని, సీఎం రేవంత్‌రెడ్డి మహిళాలోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ ఎంపీపీ సరిక హన్మంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యాలు చేసి సీఎం రేవంత్‌రెడ్డి సమర్థించుకుంటున్నారని విమర్శించారు. మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక

కమ్మర్‌పల్లి, ఆగస్టు2: కమ్మర్‌పల్లి మండల గ్రామసమాఖ్య నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏపీఎం కుంట గంగారెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమైఖ్య అధ్యక్షురాలిగా సీహెచ్ రోజారాణి, ఉపాధ్యక్షురాలుగా ఎ.రాధ, కార్యదర్శిగా ఎం వాసవి, సహాయ కార్యదర్శిగా చౌనిక, కోశాధికారిగా కమల ఎన్నికయ్యారు.

'కులగణన చేపట్టి రిజర్వేషన్లు ప్రకటించాలి'

మెండోర, ఆగస్టు2: కులగణన చేపట్టి రిజర్వేషన్‌ను ప్రకటిస్తామని భారత్‌జోడో యాత్రలో భాగంగా రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం కులగణన వెంటనే చేపట్టాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి మూర్తి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాసరి మూర్తి మాట్లాడుతూ రాష్ట్రబడ్జెట్‌లో బీసీ అన్యాయం జరిగిందని, కేవలం రూ.9200కోట్ల కేటాయించడం బీసీలను కించపరిచినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రచారంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీల కులగణన బీసీ 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్‌చేశారు. కార్యకరమంలో వడ్ల నారాయణ, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో ఫ్రైడే- డ్రైడే కార్యక్రమం

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు2: మున్సిపల్ పరిధిలో 2వార్డులో స్థానిక కౌన్సిలర్ ఖాందేశ్ సంగీత ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని కాలనీలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ ఇంటి పరిసరాలు శుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె సూచించారు. నీల్వ ఉన్న నీటిలో దోమలు ఏ విధంగా వృద్ధి చెందుతాయో ఆమె వివరించారు. అలాగే నీల్వఉన్న నీటిని తొలగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖాందేశ్ సత్యం, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్వప్న, శ్యామల, సౌందర్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

రుద్రూరు, ఆగస్టు2: జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన రుద్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రూరు మండలకేంద్రంలోని అంబం గల్లీకి చెందిన దక్కే చిన్న పర్వయ్య (54) మద్యానికి బానిసై మద్యం తాగుతూ రోడ్డుపైన ఎక్కడపడితే అక్కడ పడిపోయేవాడు. మద్యానికి బానిసైన చిన్న పర్వయ్య జీవితంపై విరక్తితో జూలై 31వ తేదిన ఉదయం మేకలను మేపడానికి మల్లయ్య గుట్ట శివారుకు వెళ్లి అక్కడ కటిక శేఖర్ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. శుక్రవారం చిన్న పర్వయ్య అన్న కొడుకు శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అప్పారావు తెలిపారు.

న్యాకతండాలో ఘనంగా తీజ్ వేడుకలు

డిచ్‌పల్లి, ఆగస్టు2: డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి శివారులో గల న్యాకతాండాలో శుక్రవారం సాయంత్రం గిరిజనులు ఆనందంగా జరుపుకునే తీజ్ వేడుకలు ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా-పెద్దఎత్తున యువతులు, మహిళలు హాజరై గోధుమలతో తయారుచేసిన బతుకమ్మలను ఒకచోట చేర్చి పాటలుపడుతూ సాంప్రదాయబద్ధంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో తండా పెద్దమనుషులు రవి, రాంరెడ్డి, ప్రేమ్, అమ్ము, గోపీనాథ్, మోహన్‌నాయక్, గోపి, గంగ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ఎడపల్లి, ఆగస్టు: ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు గాయాలయ్యాయి. యంబ లక్ష్మి గ్రామ పంచాయతీలో సఫాయి కార్మికురాలిగా విధులు నిర్వహిస్తోంది. రోజు మాదిరిగానే శుక్రవారం ఉదయం రోడ్డు ఊడ్చడానికి వెళ్తున్న ఆమెను ఉదయండీ కొనడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయని ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. దీంతో ఆమెను వెంటనే అంబులెన్సులో జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఆమె కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతన్నట్లు ఎస్సై తెలిపారు.

భూములు, ఇళ్లు కోల్పోతున్న బాధితులకు పరిహారం చెల్లిస్తాం

● ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్

వేల్పూర్, ఆగస్టు2: 63వ జాతీయ రహదారి విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్ పేర్కొన్నారు. 63వ జాతీయరహదారి విస్తరణలో ఇళ్లు, భూములు కోల్పోతున్న మండలంలోని లక్కోర, పడిగెల, కుకునూర్ గ్రామాల బాధితులతో శుక్రవారం వేల్పూర్ రైతు వేదికలో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో ఆర్డీవో మాట్లాడారు. 63వ జాతీయ రహదారి విస్తీర్ణాన్ని కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసిందని, అందులో భూములు, ఇళ్లు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం పంపిణీ పూర్తి కాగానే రోడ్డువిస్తరణ పనులుచేపట్టినట్ల తెలిపారు. లక్కోర, పడిగెల, కుకునూర్ గ్రామాల గుండా విస్తరణ జరిగే భూములకు ప్రభుత్వపరంగా రిజిస్ట్రేషన్ ప్రకారం ఉన్నటువంటి ధరలను బాధితులకు వివరించారు. రోడ్డుపక్కన, వెనుక ఉన్న ఇళ్ల భూములకు ఖరారు చేసిన ధరలను ఆర్డీవో రాజాగౌడ్ వివరించారు. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం నరిపోకుంటే కలెక్టర్‌కు, న్యాయస్థానాలకు ఏ విధంగా అప్పీల్‌కు వెళ్లాలని కోరారు. తమ గ్రామాల భూములు జాతీయ రహదారి వెంట ఎకరానికి కోట్ల రూపాయల విలువ ఉందని, ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం కేవలం లక్షల్లో ఉందని, ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరకు ఏ మాత్రం సరిపోదని బాధితులు ఆర్డీవోకు విన్నవించారు. బాధితులందరి అభిప్రాయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఆర్డీవో సూచించారు. ఈ సందర్భంగా బాధిత రైతుల విజ్ఞప్తులను ఆర్డీవో స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్, డిప్యూటీ తహసీల్దార్ సరిత, ఆర్ఐ గోపాల్, సీనియర్ అసిస్టెంట్ స్వాతి, సర్వేయర్ సాయిలు ఉన్నారు.



వేల్పూర్ రైతు వేదికలో బాధితులతో మాట్లాడుతున్న ఆర్డీవో రాజాగౌడ్

యూనియన్ బ్యాంకు మేనేజర్ అరెస్ట్

ఖిల్లా, ఆగస్టు 2: నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్ వద్ద గల యూనియన్ బ్యాంక్ మేనేజర్ పినపాటి అజయ్‌కుమార్‌ను నిజామాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో అరెస్ట్ చేసి శుక్రవారం కోర్టు ఎదుట హాజరుపర్చినట్లు ఇన్‌స్పెక్టర్ నరహరి తెలిపారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వహిన్న పినపాటి అజయ్‌కుమార్ సుమారు 42మంది ఖాతాదారులకు రుణాలు ఇప్పించి వారి వద్ద నుంచి సుమారు రూ.3 కోట్ల డబ్బులు వసూలు చేశాడని, ఆ డబ్బును ఆన్‌లైన్‌ట్రేడింగ్‌లో పెట్టిన అభియోగంపై వచ్చిన ఫిర్యాదుపై పోలీసులు విచారణ చేపట్టారు. ఖాతాదారులను మోసం చేసినట్లు బాధితుడు పుల్లూరి రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టి పోలీసులు అజయ్‌కుమార్‌ను పట్టుకుని కోర్టులో హాజరుపర్చారు.

బిందుసేద్యానికి దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్, ఆగస్టు2: సూక్ష్మనీటి, బిందు తుంపర్ల సేద్యాన్ని జిల్లాలో అమలు చేసేందుకు అర్హులైనవారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల శాఖ మదన్‌మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 924ఎకరాల్లో 910లక్షల ఆర్థికలక్ష్యంతో జిల్లాలో అమలు చేయడానికి ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ తోటలకు 1250 ఎకరాలకుగాను 245 లక్షలతో పసుపు, మొక్కజొన్న, కూరగాయలతోటలకు 1593ఎకరాలకు 8.69 కోట్లు పండ్ల జాతీమొక్కలకు 118ఎకరాలకు 25లక్షలతో పథకం అమలు చేయడానికి నిర్దేశించినట్లు తెలిపారు. తుంపర్ల సేద్యం పరికరాలకు 85 హెక్టార్లకు 16లక్షల ఆర్థికలక్ష్యాన్ని నిర్దేశించినట్లు పేర్కొన్నారు.

నడ్పల్లి సచివాలయం వద్ద హెల్త్ క్యాంప్

డిచ్‌పల్లి: మండలంలోని నడ్పల్లి సచివాలయం వద్ద శుక్రవారం పంచాయతీ ఈవో ఎల్.కిషన్‌రావు ఆధ్వర్యంలో ఆరోగ్యసిబ్బంది ఆరోగ్య శిబిరం నిర్వహించారు. నడ్పల్లి, గాంధీనగర్‌కాలనీ, డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ ప్రాంత వాసులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

బీడీ కార్మికులందరికీ రూ.4వేల జీవనభృతి ఇవ్వాలి

● మోర్తాడ్‌లో బీడీకార్మికుల భారీ ప్రదర్శన ● తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయింపు



ర్యాలీగా వస్తున్న బీడీ కార్మికులు

మోర్తాడ్, ఆగస్టు2: బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షాలు లేకుండా రూ.4016 జీవనభృతిని చెల్లించాలని మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి దేవరాం, ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షుడు ముత్తెన్న డిమాండ్‌చేశారు. వందలాది మంది బీడీ కార్మికులు మాస్‌లైన్ ఆధ్వర్యంలో శుక్రవారం మోర్తాడ్ జాతీయరహదారి మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీడీ పారిశ్రమలపై వందలాది కార్మికులు ఆదారపడి జీవిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం బహుళజాతి సిగరెట్ కంపెనీలతో కుమ్మక్కై వారికి అనేక సౌకర్యాలు కల్పిస్తుందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి బీడీకార్మికులకు రూ.4016జీవనభృతిని ఇస్తామని హామీ ఇచ్చారని, బీడీకార్మికులతోపాటు ప్యాక్‌చేసేవారికి, బట్టీవారికి, కమిషన్‌దారులు, ఉద్యోగులందరికీ రూ.4016 ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అనంతరం తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దేవరాం, ముత్తెన్న, సత్తెక్క, బి.ఆనంద్, బాల్‌కిషన్, సురేష్, జి.కిషన్, బి.అశోక్, ప్రగతి శీల బీడీవర్కర్స్ నాయకులు పాల్గొన్నారు.

గీతన్నల చైతన్యయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

పెద్దబజార్, ఆగస్టు2: జిల్లాలో అమరవీరుల యాదిలో గీతన్నల చైతన్య పోస్టర్‌ను నగరంలోని నాందేవ్‌వాడలో గల కల్లుగీత కార్మిక సంఘంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రసలహాదారుడు పెద్దివెంకట్రాములు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైనవారిని గుర్తుచేస్తూ గీతన్నల చైతన్యయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 2నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా చైతన్యయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సాయగౌడ్, కిషోర్‌గౌడ్, శ్రీరామగౌడ్, పండరీ, రామగౌడ్, కోహెడి నర్సింహులుగౌడ్ ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



సుదర్శన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సీఎం



పొతంగల్‌లో రక్తదానం చేస్తున్న కార్యకర్తలు



సుదర్శన్ రెడ్డికి పుష్ప గుచ్ఛాన్ని అందజేస్తున్న దృశ్యం

నిజామాబాద్‌అర్బన్, ఆగస్టు2: మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు పి.సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లోని అసెంబ్లీలో సీఎం.రేవంత్‌రెడ్డి, ఇతరముఖ్యనేతలు ఆయనకు జన్మదిన శుభకాంక్షలు తెలియజేశారు. జిల్లాకు చెందినరూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్‌బిన్‌హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, సీడ్స్ కార్పోరేషన్ ఛైర్మన్ అన్వేశ్‌రెడ్డి, డీసీసీబి ఛైర్మన్ రమేష్‌రెడ్డి, నాయకులు అంతిరెడ్డిరాజరెడ్డి, గంగారెడ్డి, డాక్టర్ మారయ్యగౌడ్ తదితరులు హైదరాబాద్‌లోని సుదర్శన్‌రెడ్డి నివాసంలో ఆయనను కలిసి శుభకాంక్షలు తెలిపారు.

నవీపేట,: బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. నవీపేటలో కేక్‌కట్ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న 40మంది పంచాయతీ కార్మికులకు రెయిన్‌కోట్‌లను అందజేశారు. పొతంగల్‌లో రక్తదానం శిబిరంలో పలువురు కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, రాజేందర్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, సాయారెడ్డి, బాలరాజ్‌గౌడ్, భగవాన్, గోపాల్, కిషన్ రావు, ఎస్‌కే.బాబు, ప్రవీణ్, ఈశ్వర్ రెడ్డి, మోహన్, గంగాధర్, వసంత్ పాల్గొన్నారు. జన్నేపల్లిలో కాంగ్రెస్ నాయకులు కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

● శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ మారయ్యగౌడ్ శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి శాలువా, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

● బోధన్‌లో ..

బోధన్‌రూరల్: బోధన్‌లో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాలయం, హనుమాన్ ఆలయాల్లో కాంగ్రెస్ నాయకులు పూజలుచేశారు. అంబేద్కర్ చౌరస్తాలో కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే బోధన్, సిరికొండ, డిచ్‌పల్లి, ధర్పల్లి, ఆర్మూర్, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి, నందిపేట, రెంజల్, రుద్రూర్ మండలాల్లోనూ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి జన్మదిన వేడుకలను జరుకున్నారు.

అర్గుల్‌లో ఘనంగా బోనాల పండుగ

జక్రాన్‌పల్లి, ఆగస్టు2: మండలంలోని అర్గుల్ గ్రామంలో తాజామాజీ సర్పంచ్ గోర్త పద్మరాజేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బోనాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి సర్గమ్మకు, పోచమ్మకు, ఐదుచేతుల పోచమ్మకు బోనాలు నైవేద్యాలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఊరేగింపులో భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోర్త పద్మ, ఉపసర్పంచ్ గోర్త రాజేందర్, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని పరిశీలించిన ట్రైనీ ఐఏఎస్

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు2: పట్టణంలోని శాస్త్రీనగర్‌లో ఎస్సీ బాలికల వసతిగృహాన్ని శుక్రవారం ట్రైనీ ఐఎఎస్ అధికారి సంకేత్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వసతిగృహంలో వంటశాలను పరిశీలించి బియ్యంతో పాటు తదితర వస్తువులను ఆయన గమనించారు. విద్యార్థుల సౌకర్యాల గురించి వార్డెన్ ఫర్జానబేగం, సుగుణను అడిగితెలుసుకున్నారు. విద్యార్థినిలకు పౌష్టికాహారాన్ని అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో సుమలత ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

పెద్దబజార్, ఆగస్టు2: రాష్ట్రప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య అన్నారు. శుక్రవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆహ్వానిస్తున్నామన్నారు. గత 30ఏళ్లుగా వర్గీకరణపై పోరాటం చేసి అమలు చేసుకోవాలని ఎస్సీలు, ఎస్టీలు సంతోషంగా తీర్పును ఆహ్వానిస్తున్నామన్నారు. వర్గీకరణపై మొట్టమొదటిసారిగా మద్దతు పలికిన జాతీయ పార్టీ సీపీఐయేనని గుర్తుచేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, కౌన్సిల్ సభ్యుడు రఘురామ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా సురేందర్ నాయక్

రుద్రూరు, ఆగస్టు 2 : భీమ్‌గల్‌లో సివిల్ సప్లైస్ డిప్యూటీగా తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సురేందర్ నాయక్‌ను రుద్రూరు మండల డిప్యూటీ తహసీల్దార్‌గా నియమించారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రుద్రూరు మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కొర్వ భూషణ్, సిబ్బంది ఉన్నారు.

గంజాయి విక్రయిస్తున్న యువకుడి అరెస్ట్

ఖిల్లా, ఆగస్టు2: నగరంలోని నాల్గోటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని న్యాల్‌కల్‌రోడ్డు అష్టలక్ష్మి మందిరం సమీపంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఆయన వద్ద నుంచి 220 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఖచ్చితమైన సమాచారం మేరకు సిర్పూర్ గ్రామానికి చెందిన కమ్మరి శశాంక్‌ని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా ఆయన వద్ద గంజాయి లభించినట్లు, ఎండుగంజాయిని స్వాధీనం చేసుకుని శశాంక్‌పై కేసునమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

మొరం టిప్పర్ పట్టివేత

నవీపేట, ఆగస్టు 2: మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న మొరం టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. ఫత్తేనగర్‌శివారు నుంచి నవీపేటకు అక్రమంగా మొరంతరలిస్తుండగా గురువారం అర్ధరాత్రి పట్టుకుని తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్సై పేర్కొన్నారు. అనుమతులు లేకుండా మొరం తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

వర్షానికి కూలిన ఇల్లు

సిరికొండ, ఆగస్టు2: మండలంలోని గడ్డమీది తండాలో శుక్రవారం ఉదయం ఇల్లు కూలిపోయింది. గత 10 రోజులుగా కురుస్తున్న ముసురు వానకు ఇల్లు తడిసి కూలిపోయిందని బాధితుడు లక్ష్మణ్ తెలిపాడు. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

వరద కాలువలో పడి మహిళ మృతి

ఇందల్‌వాయి, ఆగస్టు 2: పోలీసుస్టేషన్ పరిధిలోని క్యాబిన్‌తండాకు చెందిన కంట్రోత్ భారతి (43) ప్రమాదవశాత్తు వరుదకాలువలో పడిమృతి చెందినట్లు ఎస్సై మనోజ్‌కుమార్ తెలిపారు. గురువారం అర్ధరాత్రి సమయంలో భారతి కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారికాలువలో పడి కొట్టుకుపోయింది. స్థానికులు ఆమెకోసం వెదుకగా నల్లవెల్లి శివారులో శుక్రవారం మృతదేహం లభించిందని తెలిపారు. పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై సిబ్బంది ఆధ్వర్యంలో ఘటనాస్థలానికి వెళ్లి మృతదేహాన్ని పంచనామ నిమిత్తం జిల్లా కేంద్రప్రభుత్వఆస్పత్రికి తరలించారు. మృతురాలికి భర్త దర్బార్‌సింగ్, నలుగురు పిల్లలు ఉన్నారని తెలిపారు. కుమారుడు ధారుసింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

నవీపేట,ఆగస్టు2: నిజామాబాద్ మండలం మల్కాపూర్(ఏ)కు చెందిన దోసపల్లి చంద్రయ్య (55) చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. మద్యానికి బానిసైన చంద్రయ్య ఈనెల 29న గుర్తుతెలియని పురుగులమందు తాగడంతో అతడిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి చంద్రయ్య మృతిచెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడికి గతంలో రెండు వివాహాలు కాగా, ఇద్దరు భార్యలు అనారోగ్యంతో మృతిచెందారని, మూడో భార్య జమున ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఇందల్‌వాయి, ఆగస్టు 2: మండలంలోని అన్సాన్‌పల్లి శివారులో ఆటోబోల్తాపడిన ఘటనలో అల్లం అశోక్ (34) మృతిచెందినట్లు ఎస్సై మనోజ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. అశోక్‌తోపాటు బాబు, లక్ష్మణ్ ముగ్గురు కలిసి స్క్రాప్ కొనుగోలు చేయడానికి ఇందల్‌వాయి మండల కేంద్రానికి వచ్చి ట్రాలీ ఆటోలో ధర్పల్లి వెళ్తుండగా అన్సాన్‌పల్లి వద్ద ఆటోబోల్తాపడింది. డ్రైవర్ లక్ష్మణ్ ఆటోను వేగంగా నడపడంతో ఆటో బోల్తాపడిందని, అందులోఉన్న అశోక్‌కు తీవ్రగాయాలు కావడంతో చికిత్సనిమిత్తం జిల్లాకేంద్రఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి భార్య శారద ఫిర్యాదుమేరకు కేసుదర్యాప్తు చేస్తున్నామనిఎస్సై తెలిపారు. మృతుడు ధర్పల్లి గ్రామవాసిగా గుర్తించారు.

పెగడాపల్లి చెరువులో మృతదేహం లభ్యం

బోధన్‌రూరల్,ఆగస్టు2: మండలంలోని పెగడాపల్లి గ్రామంలో దామరచెరువులో శుక్రవారం ఉదయం మృతదేహం లభించినట్లు బోధన్ రూరల్ ఎస్సై నాగనాథ్ తెలిపారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు వివరాలు వెల్లడించారు. పెగడాపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ మౌలానా (55) సోమవారం కాలకృత్యాలకు వెళ్లి చెరువులో పడి మృతి చెందినట్లు మృతుడి భార్య జరీనా బేగం ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

'చలో బీసీ గర్జనను జయప్రదం చేయండి'

ముప్కాల్, ఆగస్టు2: ఈనెల 7న పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో జరిగే జాతీయ ఓబీసీ 9వ మహాసభ జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు నర్సయ్య సూచించారు. శుక్రవారం ముప్కాల్ మండల కేంద్రంలో చలో బీసీ గర్జన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ ఇవ్వాలని, ప్రధానమైన డిమాండ్‌లను ఈ మహాసభలో ప్రస్తవించానున్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘ జిల్లా సెక్రెటరీ ద్యాగ శేఖర్, తదితరులు ఉన్నారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.100	రూ.220	రూ. 240
వెన్‌కాబ్(కిలో)	రూ.105	రూ.225	రూ. 245

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.73,400	రూ.67,700	రూ.890

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : డెడ్‌పూల్ (ఇంగ్లీష్ 3డీ) (10.00, 4.45, 10.30)
: కల్కి (3డీ తెలుగు) (1.00)
: శివం భజే (7.45)
స్క్రీన్-2 : శివం భజే (10.50, 4.35, 10.20)
: బుడ్డి (1.35, 7.20)
స్క్రీన్-3 : అరోన్ (హిందీ) (10.20, 7.00, 10.10), విరాజి (1.30)
: అలనాటి రామచంద్రుడు (3.50)
స్క్రీన్-4 : లారీ ఛాప్టర్-1 (10.05)
: రాయన్ (1.50), తిరగబదరా సామి (5.00)
: ఉషా పరిణయం (7.35)
: ఆవరేజ్ స్టూడెంట్ నాని (10.40)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : బుడ్డి (తెలుగు) (1.35, 7.30)
: ఆరోన్ (హిందీ) (4.30, 10.20)
స్క్రీన్-2 : ఉషా పరిణయం (10.40)
: కల్కి (తెలుగు) (1.30)
: రాయన్ (4.50)
: పలనాటి రామచంద్రుడు (7.40)
: తిరగబదరా సామి (10.35)
స్క్రీన్-3 : డెడ్‌పూల్ (తెలుగు 3డీ) (1.30)
: శివం భజే (4.40, 10.40)
: కల్కి (7.20)

దేవి : రాయన్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : తిరగబదరా సామి (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : కల్కి (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్